నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




- అందోల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం
- కాంగ్రెసోళ్లకు సోయిలేదు... ఇకపై రాదు
- రైతుబంధు ఆపితే.. మన గెలుపు ఆగుతదా..
- 3న గెలుస్తాం.. 6న రైతుబంధు వేస్తాం
- కేసీఆర్ బతికుండగా రైతుబంధు ఆగదు..
- ఢిల్లీకి గులాంలు కావద్దు... ఆలోచించి ఓటేయాలే..
- కాంగ్రెస్ పాలనలో అంతా ఆకలిచావులే.. కరువు కాటకాలే.
- ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదర రాజనర్సింహ సింగూరు జలాలు ఎందుకు ఇవ్వలేదు
- అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాలను సంగారెడ్డిలో కలిపే బాధ్యత నాదే..
- సేవాలాల్ జయంతిరోజు సెలవు ప్రకటిస్తాం
- దళితబంధు, 24గంటల కరెంటు కొనసాగాలంటే క్రాంతికిరణ్ గెలవాలే
- అందోల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

-లోపలి పేజీల్లో..

## అందోల్‌లో ఒకే విడతలో

క్రాంతికిరణ్ గెలుపు.. అందోల్ అభివృద్ధికి మలుపు

# అందరికీ దళితబంధు

**అందోల్ నియోజకవర్గ ప్రజలు** అభివృద్ధికి పెద్దపీట వేసిన బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రజల కోసం పనిచేసే కాంత్రికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం అందోల్ మండలంలోని డాకూర్ గ్రామ శివారులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. దళితులు అధిక సంఖ్యలో ఉన్న అందోలు నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని ఒకే విడతలో గ్రౌండింగ్ చేస్తామని సీఎం ప్రకటించారు. నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని దళితబంధు పథకాన్ని ఒకే విడతలో అంతటా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతలతో నియోజకవర్గంలో 1.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతో అందోల్ భవిష్యత్తు, ప్రజల తలరాతలు మారుతాయని సీఎం కేసీఆర్ భరోసానిచ్చారు. అందోల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తనదని సీఎం హామీ ఇచ్చారు.

*- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ)/ అందోల్, నవంబర్ 27*



జోగిపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు



మెదక్ పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మా రెడ్డి

- కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దు
- 13 ఏండ్ల తర్వాత మైనంపల్లికి మెదక్ గుర్తొచ్చిందా?
- గడ్డికి, వడ్లకు తేడాతెలియని వ్యక్తి మైనంపల్లి రోహిత్
- ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలి
- రామాయంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

12

# వార్ వన్ సైడే

**'ఇక వార్ వన్‌సైడే..** మనమే గెలుస్తున్నం. ఎలాంటి ఆందోళన లేదు. ఈ పద్మాదేవేందర్‌రెడ్డిని ఆదరించండి.. అండగా ఉండి మీకు అన్నివిధాలా సేవచేస్తా.. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే మనం అధోగతి పాలవుతాం. 13 ఏండ్లుగా మైనంపల్లి మెదక్ ప్రాంత ప్రజలకు ఏం చేసిండు'.. అని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారెడ్డి అన్నారు. సోమవారం మెదక్ పట్టణం లోని పిల్లికోటాల్, రామాయంపేటలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీ, ఎస్సీ కాలనీల్లో ఆమె ప్రచారం చేశారు. రామాయంపేట మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో ముందుగా ఎస్సీ కాలనీకి చేరుకుని రోడ్‌షో నిర్వహించారు. *-రామాయంపేట/మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 27*

## రైతుబంధును అడ్డుకున్న

# కాంగ్రెస్‌ను బొందపెట్టాలే..

- 10 హెచ్‌పీ మోటర్లపై కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేదు
- కాంగ్రెస్ 3 గంటల కరెంట్ ఇస్తదట
- బీజేపీ మోటర్లకు మీటర్లు పెట్టమంటూ కేసీఆర్‌పై ఒత్తిడి తెస్తున్నది
- ఓట్ల కోసం కాంగ్రెస్, బీజేపీవి చిల్లర రాజకీయాలు
- భారీ మెజార్టీతో మనమే గెలుస్తున్నాం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- శివ్వంపేట మండలంలో ఎన్నికల ప్రచారం

'ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్, బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తున్నాయి. వారి విష ప్రచారాలను నమ్మొద్దు. రైతులకు నేనున్నానని సీఎం కేసీఆర్ పంట పెట్టుబడి సాయం కింద అందజేసే రైతుబంధును కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవాలని కొర్రీలు పెట్టారు. రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో బొందపెట్టాలి'.. అని నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం శివ్వంపేట మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. *-శివ్వంపేట, నవంబర్ 27*

11

ఏదుల్లాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

